# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## విభిన్న ప్రతిభావంతుల(వికలాంగుల) బ్యాక్ లాగ్ ఉద్యోగాల ప్రకటన

## నోటిఫికేషన్ నెం. ఎ/యస్.ఆర్.డి./302/2021,

(ఎ) వివిధ శాఖలలోని విభిన్న ప్రతిభావంతుల బ్యాక్ లాగ్ ఉద్యోగ నియామకం గురించి కడప జిల్లాకు చెందిన అర్హులైన విభిన్న ప్రతిభావంతుల నుండి ఈ క్రింది తెలిపిన వివిధ కేటగిరిలకు రిజర్వు చేయబడిన బ్యాక్ లాగ్ పోస్టులకై దరఖాస్తులు ఆహ్వానించడమైనది. చివరి తేది: 25.03.2021 సాయంత్రం 5.00 గంటలలోపు కొత్త కలెక్టరేట్ లోని, డి-బ్లాక్ లో,విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖకు సమర్పించవలెయును.

**(1) డి.యస్.సి.పరిధిలోని ఉద్యోగాలు:(6)**

| క్రమ సంఖ్య | పోస్టుల వివరములు | విద్యార్హత | కేటగిరి | | | | మొత్తము |
|---|---|---|---|---|---|---|---|
| | | | అంధులు | బధిరులు | శారీరక విభిన్న ప్రతిభావంతులు | మానసిక/ బహుళ విభిన్న ప్రతిభావంతులు | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) |
| 01. | జూనియర్ అసిస్టెంట్ | గుర్తింపు పొందిన యూనివర్సిటి నుండి ఏదైన డిగ్రీలో ఉత్తీర్ణత | 1(స్త్రీ) | 0 | 0 | 0 | 1 |
| 02 | జూనియర్ అకౌంటెంట్ | 1. గుర్తింపు పొందిన యూనివర్సిటి నుండి డిగ్రీలో బి.సి.ఎ (లేదా) బి.యస్.సి.(కంప్యూటర్) (లేదా) బి.కామ్(కంప్యూటర్) (లేదా) బి.ఎ(కంప్యూటర్) (లేదా) బి.టెక్/బి.ఇ తో కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజిలో సమానమైన పరీక్ష ఉత్తీర్ణత<br>లేదా<br>డిగ్రీ లో కంప్యూటర్ అర్హత లేని అభ్యర్థులు బోర్డు ఆఫ్ టెక్నికల్ అండ్ ట్రైయింగ్,ఆంధ్రప్రదేశ్, విజయవాడ వారు కింద నిర్వహించిన ఏదైనా సర్టిఫికేట్ కోర్సు పరీక్షలో ఉత్తీర్ణలైవుండవలెను<br>(ఎ) ఆఫీసు ఆటోమేషన్ (లేదా)<br>(బి) పి.సి మెయింటెనెన్స్ మరియు ట్రబుల్ షూటింగ్ (లేదా)<br>(సి) వెబ్ డిజైనింగ్ | 0 | 0 | 1(ఙ) | 0 | 1 |
| 03 . | టైపిస్ట్ | 1. గుర్తింపు పొందిన యూనివర్సిటి నుండి ఏదైన డిగ్రీలో ఉత్తీర్ణత మరియు<br>2. టైపు రైటింగ్ తెలుగు నందు ప్రభుత్వ స్టాండర్డ్ కీ బోర్డ్ హైయ్యర్ గ్రేడ్ నందు ఉత్తీర్ణత తెలుగు మరియు ఇంగ్లీష్ హైయ్యర్ గ్రేడ్ నందు ఉత్తీర్ణులైన అభ్యర్థులు లభ్యము కానప్పుడు టైపు రైటింగ్ తెలుగు లోయర్ నందు ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులు<br>3. తెలుగు టైపు రైటింగ్ నందు ఉత్తీర్ణులైన అభ్యర్థులు లభ్యము కానప్పుడు ఇంగ్లీష్ టైపు రైటింగ్ నందు హైయ్యర్ /లోయర్ అభ్యర్థులు పరిగణలోనికి తీసుకోనబడును. కాని వారి ప్రొబెషన్ కాలము పూర్తి అయ్యేలోగా తెలుగు టైపు రైటింగ్ నందు హైయ్యర్ ఉత్తీర్ణత కావలెను. లేదా అందులకు NIVH / ప్రాంతీయ కేంద్రం NIVH, చెన్నై,వారు జారీ చేసిన టైప్ రైటింగ్ నందు ఉత్తీర్ణత . | 3(స్త్రీ) | 0 | 0 | 0 | 3 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 04 | జూనియర్ స్టెనో | 1. గుర్తింపు పొందిన యూనివర్సిటి నుండి ఏదైన డిగ్రీలో ఉత్తీర్ణత మరియు<br>2. టైపు రైటింగ్ నందు ఇంగ్లీషు హైయర్ మరియు తెలుగు హైయర్ , షార్ట్ హ్యాండ్ నందు ప్రభుత్వ స్టాండర్డ్ కి బోర్డ్ లోయర్ ఇంగ్లీషు గ్రేడ్ నందు ఉత్తీర్ణత | 0 | 0 | 1(జ) | 0 | 1 |
| | | మొత్తము | 04 | 0 | 02 | 0 | 06 |

**(బి) డి.యస్.సి. పరిధిలోనికి రాని ఉద్యోగాలు: 18**

| క్రమ సంఖ్య | పోస్టుల వివరములు | విద్యార్హత | కేటగిరి | | | | మొత్తము |
|---|---|---|---|---|---|---|---|
| | | | అంధులు | బధిరులు | శారీరక విభిన్న ప్రతిభావంతులు | మానసిక/ బహుళ విభిన్న ప్రతిభావంతులు | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) |
| 01. | ట్రేసర్ | SSC issued by State Board of Secondary Education or its equivalent recognized by the SSC Board. In addition to the above qualifications<br>Must have passed Lower Grade Technical Examination in Geometrical Drawing, Building Drawing and Estimates and Freehand outline in Modern Drawing<br>**(OR)**<br>Must have passed Group Certificate Course in Draughtsman Course in four Subjects from any ITI in the State or equivalent qualification<br>**(OR)**<br>Must have passed Trade Test, Draughtsman, Civil Course from any ITI in this state or its Equivalent examination | 0 | 1(జ) | 0 | 0 | 1 |
| 02 | కార్యాలయపు సబార్డినేట్/అటెండర్ | 7వ తరగతి ఉత్తీర్ణత | 0 | 0 | 0 | 3(జ) | 3 |
| 03 . | వాటర్-కమ్-వాచ్ మెన్ | 5వ తరగతి ఉత్తీర్ణత | 1(స్త్రీ) | - | - | 0 | 1 |
| 04 | ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ -2 | 1 ఇంటర్మీడియట్ తరువాత ఒక సంవత్సరం ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు చేసి ఉండాలి.<br>2.పదవ తరగతి తరువాత రెండు సంవత్సరముల డి.యం.యల్.టి.కోర్సు లేదా<br>3.డిగ్రీలో బి.యస్ సిలో మెడికల్ టెక్నాలజీతో ఆప్షనల్ సబ్జెక్టుగా డిగ్రీ ఉండాలి. లేదా నాలుగు సంవత్సరముల డిగ్రీతో బి.జడ్.సి. ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత. పి.జి.డిప్లొమాలో యం.యల్.టి. NIMS/SVIMS HYDERABAD వారిచే జారీ చేయబడిన సర్టిఫికేట్.<br>4. బి.యస్.సి. డిగ్రీ(లైఫ్ సైన్సు) ప్రథమ శ్రేణి ఉత్తీర్ణతతో పి.జి. డిప్లొమాలో యం.యల్.టి. NIMS/SVIMS HYDERABAD వారిచే జారీచేయబడిన సర్టిఫికేట్.<br>5. గుర్తింపు పొందిన యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ వారిచే కెమికల్ బయోకెమిస్ట్రీలో | 0 | 1(జ) | - | 0 | 1 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | కమిషన్ వారిచే కెమికల్ బయోకెమిస్ట్రీలో పి.జి. డిప్లొమా ఉండాలి.<br>6.ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సు ఒక సంవత్సరము క్లినికల్ ట్రైనింగ్ /అప్రంటిస్ కలిగి ఉండాలి.<br>7. అకాడమిక్ ఇంటర్మీడియట్ మరియు యస్.యస్.సిలో డి.యం.యల్.టి.సి. పరిక్షలో ఉత్తీర్ణత. | | | | | |
| 5 | ఫీల్డ్ మెన్ | 1.Must have passed SSC or equivalent examination and<br>2.Under going training in Institute of fisheries Centre(IFTC) As per G.O.Ms.No.08 dt.24.01.2002 of Animal Husbandry,Dairy Development and Fisheries(Fish-I)Department). | 1 (స్త్రీ) | 0 | 0 | 0 | 1 |
| 6 | పి హెచ్ వర్కర్ | 7వ తరగతి ఉత్తీర్ణత , | 1 (స్త్రీ) | 1(జ) | 1(జ) | 1(జ) | 4 |
| 7 | టెక్నికల్ సబార్డినేట్ | 7వ తరగతి ఉత్తీర్ణత | 1 (స్త్రీ) | 0 | 0 | 0 | 1 |
| 8 | స్వీపర్ | 7వ తరగతి ఉత్తీర్ణత | 1 (స్త్రీ) | 1(జ) | 0 | 0 | 2 |
| 9 | ఫార్మసిస్ట్ గ్రేడ్-II | 1. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత మరియు<br>2. డి – ఫార్మసి ఉత్తీర్ణత | 1 (స్త్రీ) | 0 | 0 | 0 | 1 |
| 10 | డ్రైన్ క్లీనర్ | 7వ తరగతి ఉత్తీర్ణత | 1 (స్త్రీ) | 0 | 0 | 0 | 1 |
| 11 | ట్రాక్టర్ వర్కర్ | 7వ తరగతి ఉత్తీర్ణత | 1 (స్త్రీ) | 0 | 0 | 0 | 1 |
| 12 | రోడ్ గ్యాంగ్ లేబర్ | 7వ తరగతి ఉత్తీర్ణత | 0 | 0 | 1 | 0 | 1 |
| | | మొత్తము | 08 | 04 | 02 | 4 | 18 |

గమనిక : జ = జనరల్(పురుషులు/మహిళలు ) స్త్రీ : (మహిళలు)

మహిళలకు రిజర్వు చేసిన పోస్టులకు అర్హత గల మహిళ అభ్యర్థులు లేనియెడల అదే కేటగిరికి చెందిన అర్హత గల పురుషులను పరిగణలోనికి తీసుకోనబడును.

ఎంపిక పక్రియ: (ఎ) పై తెలుపబడిన డి.యస్.సి.పరిధిలోని ఉద్యోగాలకు ప్రభుత్వ ఉత్తర్వుల 74 సాధారణ పరిపాలన (సర్వీసెస్ –ఎ) డిపార్టుమెంటు తేది: 14.07.2007 ప్రకారము సదరు ఉద్యోగానికి నిర్దేశించబడిన విద్యార్హతల నందు అత్యధిక మార్కుల శాతము పొందిన వారిని మరియు ఎంప్లాయిమెంట్ ప్రాతి పదికన ఉద్యోగానికి ఎంపిక చేయడం జరుగుతుంది.

G.o.Ms.No.133, General Administration (SER.B) Department dt: 12.05.2014 Test shall be conducted, i.e, “Proficiency in office Automation with usage of Computer and Associated software” only for short listed candidates.

(బి) పై తెలుపబడిన డి.యస్.సి.పరిధిలోనికి రాని ఉద్యోగాలకు అవసరమైన/తప్పని సరి విద్యార్హత, అంగవైకల్య శాతం, ఎంప్లాయిమెంట్ సీనియారిటి మరియు వయస్సు ప్రాతి పదిక అంశాలను పరిగనలోనికి తీసుకోని వాటిని క్రోడీకరించి నిర్దేశించిన వాటిలో అత్యధిక మార్కులను పొందిన వారిని ఎంపిక చేయబడును.(కనీస అర్హతతో పాటుగా డిగ్రీ వరకు కుడా పరిగణలోనికి తీసుకోనబడును)

(గమనిక:- డి.యస్.సి.పరిధిలోనికి రాని ఉద్యోగాలకు 5,7,8 వ తరగతిల లో చదివిన వారు బోనఫైడ్/ స్టడీ సర్టిఫికెట్ తప్పని సరిగా జతపరచవలయును , పై తరగతిలలో అత్యదిక మార్కులు పరిగనలోనికి తీసుకొనబడవు)

(1) అంధులు 5వ తరగతి/7వ తరగతి అర్హత లేకున్నా 10వ తరగతి నేరుగా చదివినట్లైయితే పైన పేర్కొన క్రమ సంఖ్య: 02,03,05 నుండి 11 వరకు వున్న ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోనవచ్చును.

**సూచనలు:**

1. అభ్యర్ధి వయస్సు 31.03.2021 నాటికి 18 సంవత్సరముల పైబడి 52 సంవత్సరములు లోపు ఉండవలెను.
2. వైద్య ధృవీకరణ పత్రము జిల్లా మెడికల్ బోర్డు(Sadarem) వారిచే జారీ చేయబడి ఉండవలెను. మ్యాన్యువల్ జిల్లా మెడికల్ సర్టిఫికెట్ అంగీకరిచబడవు. శారీరక విభిన్న ప్రతిభావంతులు మరియు అంధులకు కనీస వైకల్యం 40 శాతము మరియు బదిరులకు కనీస వైకల్యం 75 శాతము కలిగి వుండవలెను.
3. ఒకే అభ్యర్ధి ఒకటి కన్నా ఎక్కువ పోస్టులకు దరఖాస్తు చేయదలచిన ప్రతి పోస్టునకు విడివిడిగా దరఖాస్తు చేయవలెను.
4. అభ్యర్ధి బయోడేటాతో పాటు తప్పని సరిగా వైద్య ధృవీకరణ పత్రము (Sadarem), విద్యార్హత ధృవీకరణ పత్రాలు(స్టడీ సర్టిఫికేట్ లు 1 వతరగతి నుంచి కనీస అర్హత వరకు), స్థిర నివాస ధృవీకరణ(నేటివిటి)(అంధులు,బధిరులు వేరే జిల్లాలో ఛదవినచో వారి తల్లిదండ్రుల స్థిర నివాస ధృవీకరణపత్రం కూడా తప్పని సరిగా జత చేయవలెను.) ఎంప్లాయిమెంట్ (ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి)కార్డ్ తో పాటు మొదలగు వాటి నిజ ప్రతుల పై స్వీయ ధృవీకరణ చేసి దరఖాస్తుతో పాటు జత పరచవలెయును.
5. అసంపూర్తి దరఖాస్తులు తిరస్కరించబడును. అట్టి దరఖాస్తుల పై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు చేయబడవు.
6. పూర్తి చేసిన బయోడేటా,ఫారంను అవసరమగు ధృవప్రతాల ప్రతులతో పాటు ఒక పాస్ పోర్ట్ సైజు ఫోటో అతికించి "జిల్లా కలెక్టర్, కలెక్టర్ భవన సముదాయము,కడప – 516001 లేదా సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రలు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, డి-బ్లాక్, న్యూ కలెక్టరేట్, కడప నకు కవర్ పై విభిన్న ప్రతిభావంతుల బ్యాక్ లాగ్ పోస్టుకై దరఖాస్తు, పోస్టు వివరములు, కేటగిరి(VH/HH/OH/MD) అని వ్రాయవలెను. రిజిస్టర్ పోస్టు ద్వారా గాని, వ్యక్తిగతంగా కాని తేది: 25 .03.2021 సాయంత్రం 5.00 గం. లోగా అందేలాగ పంపవలేయును.
7. అభ్యర్ధి చిరునామా మార్పులో గాని లేదా తపాలాశాఖ వారి ఆలస్యమునకు గాని శాఖాపరంగా ఎటువంటి భాధ్యత వహించబడదు.
8. ఏ కారణము తెలుపకుండానే పై తెల్పిన పోస్టులు భర్తీ ప్రక్రియను నిలుపుదల చేయుటకు లేదా రద్దు చేయుటకు సర్వ అధికారములు జిల్లా కలెక్టర్,కడప వారికి కలవు.
9. పై తెల్పిన పోస్టులు సందర్భానుసారంగా లభ్యతను బట్టి పెరగవచ్చును లేదా తగ్గవచ్చును.
10. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 104, తేది: 24-03-2000 సాదారణ పరిపాలన(యస్.పి.ఎఫ్.-ఎ) శాఖ ప్రకారము అంధుల మరియు బధిరుల స్థానిక నివాసము నిర్ణయించబడును.
11. **బయోడేటా దరఖాస్తు నమూనా:-** " విభిన్న ప్రతిభావంతుల బ్యాక్ లాగ్ ఉద్యోగాల నియామకాలు 2021 అనే హెడ్డింగ్ తో కుడివైపు పై భాగాన తెలుపుతూ

1) అభ్యర్ధి పూర్తి పేరు. 2)తండ్రి పేరు. 3) పూర్తి చిరునామా(పిన్ కోడ్ తో సహా). 4) ఏ విధమైన విభిన్న ప్రతిభావంతులు(శాతం సహా). 5) పుట్టిన తేది.6)వయస్సు.(31-03-2021 నాటికి 52 సంవత్సరములు లోపు ఉండవలయును). 7)విద్యార్హతలు(ఎ) డి,యస్,సి ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్ధులు మాత్రమే మార్కులు తప్పని సరిగా పొందుపరచవలయును.).(బి) సాంకేతిక విద్యార్హతలు. 8)కులము. 9) ఎంప్లాయిమెంట్ కార్డు నెం. మరియు రిజిస్టర్డ్ తేదితో పాటు 31.03.2021 నాటికి పూర్తి అయిన సంవత్సరాలు. 10) ఫోన్ నెం/సెల్ నెం. 11) స్వస్థలము: (ఎ) స్వంత జిల్లా.

(బి) 1 వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివిన వివరములు: విద్యా సంవత్సరము,పాఠశాల పేరు మరియు చిరునామా, తరగతి. 12) ఆధార్ కార్డు నెంబర్. 13) ఇతర వివరములు (స్టడీ సర్టిఫికేట్ పొందు పరచవలయును )
14) పైన పేర్కొనబడిన వివరములు అన్నియు నాకు తెలిసినంత వరకు యదార్థతమైనవి. వీటిలో ఎమైనా అసత్యమని తెలిసినచో మీచే గైకొనబడు ఎలాంటి చర్యకైన బాధ్యత వహించెదను. 15) అభ్యర్థి సంతకం కుడివైపు క్రింది భాగమున తప్పనిసరి. అభ్యర్థి సంతకం లేని యెడల దరఖాస్తును తిరస్కరించబడును.

**గమనిక: దరఖాస్తు పంపే కవరు పైన ఏ ఉద్యోగాని దరఖాస్తు చేస్తున్నారో ఆ ఉద్యోగం పేరు తప్పనిసరిగా వ్రాయాలి.**

09/03/21

**జిల్లా కలెక్టరు,**

**కడప జిల్లా.**

5/3/21
JC(A&W)